క్లుప్తంగా

విధుల్లో చేరిన తహసీల్దార్

నాగులుప్పలపాడు: రెండు నెలలుగా సెలవుపై వెళ్లిన తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి తిరిగి సోమవారం నుంచి విధుల్లో చేరారు. ఇక్కడే డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న జయలక్ష్మి ఇప్పటి వరకు ఇన్‌చార్జి తహసీల్దార్‌గా వ్యవహరించారు. ఈ క్రమంలో రెగ్యులర్ తహసీల్దార్‌గా ఉన్న అశోక్‌కుమార్‌రెడ్డి తిరిగి విధుల్లో చేరడంతో మండలానికి పూర్తి స్థాయి అధికారిని నియమించినట్లయింది.

ఫ్యాప్టో చైర్మన్‌కు అభినందన



ఫ్యాప్టో చైర్మన్‌ను అభినందిస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు: ఫ్యాప్టో జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన శ్రీనివాసులును మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి అభినందించారు. సోమవారం మండల విద్యా వనరుల కార్యాలయానికి విచ్చేసిన చైర్మన్‌ను కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై తమ గళం వినిపించాలని కోరారు. మౌలాలీ, జేవీఆర్, వెంకట్రావు, ఈశ్వరయ్య, ఉన్నారు.

మహిళా విద్యకు ఫాతిమా సేవలు ఎనలేనివి



ఫాతిమా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పామూరు: మహిళల విద్యకు ఫాతిమాసేవలు ఎనలేనివని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంఘాల నాయకులు షేక్.నాయబ్‌రసూల్, వైఎస్సార్‌సీపీ, ప్రజాసంఘాల నాయకులు షేక్.నాయబ్‌రసూల్‌లు అన్నారు. స్థానిక స్వయంకృషి స్వచ్ఛందసేవాసంస్థ కార్యాలయంలో సోమవారం ఆధునిక భారత తొలిమహిళా ముస్లిం ఉపాధ్యాయిని షేక్.ఫాతిమా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలను నివాళులర్పించారు. పూలే దంపతులకు ఆశ్రయం ఇచ్చి ఆదుకోవడమేకాకుండా తానుకూడా లౌకిక విద్యను నేర్చుకుని సావిత్రిబాయితోకలిసి విద్యాబోధన చేసి తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయిని ఫాతిమా అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పి.బాలసిద్దయ్య, ఎంఏటీ నాయబ, శ్రీరాం శ్రీను, జిలాని, కోడిగుంపల నాయబ్‌రసూల్, రఫీ, కందుల వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఘంటసాల నాటకరంగం నూతన అధ్యాయం



ఘంటసాల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కళాకారులు

ఒంగోలు: తెలుగు నాటకరంగంలో ఘంటసాల నాటక రంగం నూతన అధ్యాయానికి దారితీసిందని పలువురు కళాకారులు పేర్కొన్నారు. సోమవారం రాత్రి స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్ కళావేదికపై గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవిత చరిత్ర ఆధారంగా భాస్కరుని సత్య జగదీష్ రచనా దర్శకత్వంలో ప్రదర్శించిన ఘంటసాల నాటకం ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఘంటసాల పాత్రలో ఇంద్రకుమార్ పరకాయ ప్రవేశం చేసి పాత్రకు ప్రాణం పోశారు. ఘంటసాల మాస్టారు విజయనగరంలో సంగీతం నేర్చుకునేందుకు వెళ్లిన సందర్భంతో ప్రారంభమైన నాటిక సినీ పరిశ్రమలో ఆయన జైత్రయాత్ర, ఆయన జీవితంలో జరిగిన అనేక సంఘటనలతో, ఆసక్తికర సన్నివేశాలతో నాటకం సాగింది. మధురం సాంస్కృతిక సంస్థ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీసాయి సంతోషి నాట్యమండలి, స్టేషన్ ఘనాపూర్ సురభి కళాకారులు నాటకాన్ని ప్రదర్శించారు. నాటక ప్రదర్శనకు ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత పాటిబండ్ల ఆనందరావు, ప్రకాశం జిల్లా రచయితల సంఘ అధ్యక్షుడు పొన్నూరి వెంకట శ్రీనివాసులు, రంగభూమి కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్, కోశాధికారి ధేనువుకొండ సుబ్బయ్య, కళాభిమాని, పారిశ్రామికవేత్త మండవ శ్రీనివాసరావు, డాక్టర్ కొర్రపాటి సుధాకర్, డాక్టర్ సోమశేఖర్, నంది అవార్డు గ్రహీత చిట్టా శివప్రసాద్, కళాకారులు , గాయకులు పలువురు పాల్గొన్నారు. మంచి నాటకాన్ని రచించి 30 మంది కళాకారులతో రాష్ట్రంలో అనేక చోట్ల ప్రదర్శనలు ఇస్తున్న రచయిత, దర్శకులు భాస్కరుని సత్యజగదీష్‌ను పలువురు అభినందించారు.

మీ చల్లని దీవెనలే జగనన్నకు ఆశీర్వాదాలు





మహిళలకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్, వృద్ధుడి యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

- ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు
- మళ్లీ సీఎంగా గెలిపించుకుందాం.. జగనన్నకు అండగా నిలవండి
- ఎండ్లూరులో గడప గడప కార్యక్రమానికి విశేష ఆదరణ

చీమకుర్తి: పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, మీరు చూపించే చల్లని దీవెనలే జగనన్నకు ఆశీర్వాదాలని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు లబ్ధిదారులతో అన్నారు. సోమవారం సంతనూతలపాడు మండలం ఎండ్లూరులో రెండో రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష ఆదరణ లభించింది. సంక్షేమ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్‌లు ఇంటింటికి తిరిగి ఏఏ ఇంట్లో లబ్ధిదారులకు ఎంతెంత లబ్ధి కలిగిందో పథకాల వారీగా వివరిస్తూ 324 గడపలు సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు చూపిన ఆదరణ, వారి నుంచి వస్తున్న స్పందన చూసి వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని, అండగా నిలవాలని ఎమ్మెల్యే టీజేఆర్ విజ్ఞప్తి చేశారు. ఎండ్లూరు సచివాలయం పరిధిలోని మన్నంవారిపాలెం, ఎండ్లూరు అంబేడ్కర్ నగర్, కుంచాలవారిపాలెంలోని ఇళ్లను సందర్శించారు. ఆయా గ్రామస్తుల నుంచి ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబుకు ఘన స్వాగతం లభించింది. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బి.విజయ, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, స్థానిక సర్పంచ్ ఎస్.పుల్లయ్య, ఎంపీటీసీ సభ్యుడు కె.వెంకటేశ్వరరావు, దుంపా యలమందారెడ్డి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కుంచాల అంజయ్య, చీకటి తిరుమల, డోలా చిన అంజయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

చీమకుర్తి: ఏకాగ్రతతో చదువులో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించటం ద్వారా ఉన్నత శిఖరాలకు ఎదగాలని సైకాలజిస్ట్ డాక్టర్ సుబ్బారావు అన్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అండ్ రీప్రోగ్రామింగ్ ఆఫ్ మైండ్ అనే అంశంపై మంగళవారం చీమకుర్తిలోని బీవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులకు సుబ్బారావు మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కాలేజీ యాజమాన్యం కల్పించే సదుపాయాలు సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ దశరథరామిరెడ్డి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సుబ్బారావు, వేదికపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ఒంగోలు అర్బన్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థి ఉలగట్ల వినోద్‌కు సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థికి ప్రవాస భారతీయులు శ్రీహరి ఐనంపూడి, కనపర్తి రాజ్‌కుమార్‌ల సహకారంతో మొత్తం రూ.24 వేలు సోమవారం అందజేశారు. దీనిలో కుర్రా ప్రసాద్, షేక్ సర్దార్, మండవ సుబ్బారావు, నేరెళ్ల శ్రీనివాసరావు, సుబ్బు, పాపిశెట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలకు పేస్ విద్యార్థి



పేస్ విద్యార్థి టి.సంతోష్

ఒంగోలు: జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీ ద్వితీయ సంవత్సరం సివిల్ విభాగం విద్యార్థి టి.సంతోష్ ఎంపికయ్యాడు. ఇటీవల జేఎన్‌టీయూ కాకినాడ ఆధ్వర్యంలో విజయవాడలోని గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన పోటీల్లో సంతోష్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని కాలేజీ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల డాక్టర్ జీవీకే మూర్తి తదితరులు అభినందించారు. విద్యార్థి ఈ నెల 13 నుంచి 17వ తేదీ వరకు మంగళూరు యూనివర్శిటీలో జరిగే అంతర్ యూనివర్శిటీ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

మెప్మాలో సంక్రాంతి సంబరాలు



కోడి పుంజులతో సరదాగా మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు సబర్బన్: నగరంలోని అద్దంకి బస్టాండ్ సెంటర్ మెప్మా కార్యాలయంలో సోమవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మెప్మా పీడీ తేళ్ల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో తొలుత మెప్మా గ్రూపు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సరదాగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రాంగణంలో గంగిరెద్దుతో నాట్యం చేయించారు. ప్రత్యేకంగా అలంకరించిన గంగిరెద్దుతో అనేక రకాల విన్యాసాలు చేయించారు. కోడిపుంజులతో సరదాగా పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత కోడి పుంజులతో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. డీసీహెచ్ కొండయ్యతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



నాట్యం చేస్తున్న గంగిరెద్దు

12న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఒంగోలు: ఈ నెల 12న కారుమంచిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మా ఊరు అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక రాంనగర్‌లోని అసిస్ట్ ఇండియా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నంది అవార్డు గ్రహీత పాటిబండ్ల ఆనందరావు, మా ఊరు అభివృద్ధి కమిటీ గ్రామ కో ఆర్డినేటర్లు చిట్యాల రామిరెడ్డి, మల్లవరపు అంజిరెడ్డి, అసిస్ట్ సంస్థ డైరెక్టర్ కె.శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ ఆదాయం రూ.56 వేలు

సీఎస్‌పురం: మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ 56,327 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి తెలిపారు. స్వామి దర్శనం టిక్కెట్లు అమ్మకం ద్వారా రూ.32,250, స్వామి లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ.16,740, స్వామి ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరాళాలు రూ.7,337 వచ్చినట్లు చెప్పారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో లాభం

- డీపీవో జీవీ నారాయణరెడ్డి

కె.పల్లెపాలెం (కొత్తపట్నం): ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రాసెస్ చేసి విక్రయిస్తే గ్రామం పరిశుభ్రంగా ఉండటమేగాక పంచాయతీలకు అధిక లాభం చేకూరుతుందని జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి అన్నారు. కె.పల్లెపాలెంలో చెత్త సంపద తయారి కేంద్రం వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రాసెస్ చేసే మిషన్లు డీపీవో చేతుల మీదగా సోమవారం ప్రారంభించారు. 10 హెచ్‌పీ ప్లాస్టిక్ షడ్డర్, 5 హెచ్‌పీ ప్లాస్టిక్ షడ్డర్ ఏర్పాటు చేసి ట్రయిల్ రన్‌గా 3 ఎంఎం సైజ్‌లో 200 కేజీ ప్లాస్టిక్ పార్టికల్స్ ఔట్‌పుట్ ప్రాసెస్ చేశారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ షడ్డర్ నుంచి వ్యర్థాలను గంటకు టన్ను ప్రాసెసింగ్ తయారు చేసే సామర్థ్యం ఉందన్నారు. ప్రాసెసింగ్ కూడా త్వరగా జరుగుతుందన్నారు. ఒంగోలు డివిజన్ నుంచి కె.పల్లెపాలెం గ్రామానికి దిగుమతు చేసుకుని ప్లాస్టింగ్ షడ్డర్ ద్వారా ప్రాసెస్ చేసుకుని అమ్మడం ద్వారా పంచాయతీ లాభపడుతుందన్నారు. ఎంపీడీవో పి.సుజాత, ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్య, సర్పంచ్ విశ్వనాథపల్లి ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు.

బడుగుల వికాసం ప్రభుత్వ లక్ష్యం




బస్సులు ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

- బస్సులను జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: బడుగు, బలహీన వర్గాల వికాసం ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. సోమవారం జగనన్న బడుగుల వికాసం కింద ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఐదు ఆర్టీసీ అద్దె బస్సులను పీవీఆర్ పాఠశాల వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ బస్సులు ఆర్టీసీ ఆధ్వర్యంలో వివిధ రూట్లలో తిరగుతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న బడుగుల వికాసం కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఐదు బస్సులకు సంబంధించి ఎస్‌బీఐ ఒంగోలు రీజయన్ ఆధ్వర్యంలో రూ.2 కోట్ల మేరకు రుణం మంజూరు చేసిందన్నారు. దీనిలో పరిశ్రమల శాఖ జీఎం మధుసూదన్‌రెడ్డి, ఎల్‌డీఎం యుగంధర్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్‌లు ప్రసాద్, ఆనంద్, సురేష్, డిప్యూటీ మేనేజర్ పీబీ చంద్రశేఖర్, డిక్కీ ప్రతినిధులు వి.భక్తవత్సలం, ఆశీర్వాదం, హరి, బస్సుల యజమానులు దాసరి అమీరా, పి.సాల్మాన్‌రాజు, నిఖిల్, జాన్‌వెస్లీ పాల్గొన్నారు.

39 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు



గర్భిణులను పరీక్షిస్తున్న వైద్యురాలు సాయి ప్రసన్న

గుడ్లూరు: స్థానిక పీహెచ్‌సీలో గర్భిణలను వైద్యాధికారి సాయి ప్రసన్న వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ గ్రామాలు నుంచి వచ్చిన 39 మంది గర్భిణులు పరీక్షలు చేసి రక్త హీనత తక్కువగా ఉన్న వారికి ఐరన్ మాత్రలు అందచేశారు. పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలన్నారు. వైద్యశాలల్లోనే కాన్పులు చేయించుకోవాలన్నారు. సీహెచ్‌ఓ భాస్కరరావు, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

సింగరాయకొండ: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సెబ్ అధికారులు కలికవాయ ఫ్లెటోవర్ వద్ద సోమవారం సీజ్ చేశారు. సెబ్ ఇన్‌చార్జి ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం.. పాలేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ మహేంద్రను అదుపులోకి తీసుకున్నారు. మొదటి తప్పుగా భావించి రూ.10 వేల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

నాగులుప్పలపాడు: గ్రామాల్లో అభివృద్ధే ప్రధానంగా పాలన సాగుతోందని ఉప్పుగుండూరు సర్పంచ్ దేవరకొండ జయమ్మ అన్నారు. సంతనూతలపాడు శాసనసభ్యుడు టీజేఆర్ సుధాకర్‌బాబు నిధులతో ఉప్పుగుండూరులోని ఎంపీటీసీ-2 సెగ్మెంట్‌లో సోమవారం సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పనులను సర్పంచ్ జయమ్మతో పాటు ఎంపీటీసీలు మున్నంగి వెంకట్రావు, తాటి అనూరాధలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నాయకులు ఉప్పుగుండూరు శ్రీనివాస ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాదాసు రాంబాబు, కొలకలూరి విజయ్‌కుమార్, పెంట్యాల శ్రీను, దేవరకొండ వెంకటేశ్వర్లు, సెక్రటరీ శ్రీరామ్మూర్తి ఉన్నారు.



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీటీసీ, నాయకులు

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఆహ్వానం

చీమకుర్తి: జిల్లాస్థాయి ఆహ్వాన కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గొల్లపూడి కోటేశ్వరరావు చౌదరి, మార్తల తిరుపతి రెడ్డి తెలిపారు. మంగళవారం చీమకుర్తిలో పోటీల వివరాలు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో స్త్రీ, పురుషుల విభాగంలో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు సంక్రాంతి పండగ సందర్భంగా ఈ నెల 15, 16వ తేదీల్లో చీమకుర్తిలోని హరిహరక్షేత్రం ఎదురుగా ఉన్న ఎంఎస్ఆర్ ధరణి అపార్టుమెంట్ ప్రాంగణంలో పోటీలు నిర్వహిస్తున్నారు. ఆసక్తి ఉన్న స్త్రీ, పురుషుల కబడ్డీ క్రీడాకారులు తమ ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించుటకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్రా భాస్కర్‌రావు, రోటరీ క్లబ్ సభ్యులు మన్నం నాగరాజు, పరాంకుశం శ్రీనివాసమూర్తి, ప్రసాదరెడ్డి, వీరారెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న భాస్కర్‌రావు

గర్భిణులు ఐరన్ సిరప్ వాడాలి

మద్దిపాడు: గర్భిణులు ఐరన్ సిరప్‌ను ఎక్కువగా వాడాలని డాక్టర్ మానస సూచించారు. సోమవారం (ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్) పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు ఎక్కువగా రక్త హీనతతో కనిపిస్తున్నారని, గర్భిణిగా ఉన్న సమయంలో రక్తం కనీసం 11 గ్రాముల కంటే ఎక్కువ ఉండాలని చెప్పారు. మంచి పౌష్టికాహారం తింటూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. రక్తం తక్కువగా ఉన్నవారు ఆస్పత్రికి వస్తే వారికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్ల ద్వారా రక్తం పెంపొందించే విధంగా తాము ప్రయత్నిస్తామన్నారు. పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో సోమవారం 35 మంది గర్భిణులకు పరీక్షలు చేశారు. వారందరికీ ఐరన్ సిరప్‌లు, ప్రొటీన్ పౌడర్లు స్వయంగా కొనుగోలు చేసి పంపిణీ చేశారు. వారి వెంట జూనియర్ డాక్టర్‌లు, సీహెచ్‌ఓ పి.లలితమ్మ, పీహెచ్ఎన్ రజితకుమారి, హెచ్‌వీలు ఓపీ పద్మావతి, కె.పద్మ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



గర్భిణులకు ప్రొటీన్ పౌడర్ అందిస్తున్న డాక్టర్ మానస

సంక్షేమ ప్రదాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



శిద్దా రాఘవరావు

ఒంగోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రదాతని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకులు శిద్దా రాఘవరావు అన్నారు. సోమవారం స్థానిక తన నివాసంలో ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని వలంటరీ వ్యవస్థతో సంక్షేమ పాలన అందిస్తున్నారని కొనియాడారు. ఇళ్ల వద్దకే పెన్షన్లు అందిస్తూ పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ప్రజా సంకల్పయాత్ర పూర్తయి నాలుగుళ్లే అయిన సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు ఒకసారి వాటిని మననం చేసుకోవాలన్నారు. రాష్ట్ర పాలనలో చక్కటి మార్పుతీసుకొస్తూ పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఏకైక వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. లబ్ధిదారుల మోముల్లో ఆనందం తాండవిస్తోందని, ప్రతి కుటుంబానికి అమ్మ ఒడి, చేయూత, రైతు భరోసా, ఆసరా, పెన్షన్ వంటి అనేక పథకాలు అందుతున్నాయని, తద్వారా ఆర్థిక భరోసాను పొందుతూ కరోనా వంటి కష్ట కాలంలో సైతం ఆనందంగా జీవించగలిగారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ పొందాలన్నా, పెన్షన్ తీసుకోవాలన్నా వృద్ధులు పడిన ఇబ్బందులు వాటిని అనుభవించిన వారు చెబితే ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక వలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నారని పేర్కొంటూ సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజలందనూ కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉందని శిద్దా రాఘవరావు అభిప్రాయపడ్డారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి



తూర్పునాయుడుపాలెంలో పొగాకు తోటలను పరిశీలిస్తున్న వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు

టంగుటూరు: రైతులు వీలైనంతవరకు రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించి, జీవ సంబంధ పురుగు మందులు వాడాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు సూచించారు. సోమవానం టంగుటూరు వేలం కేంద్రం పరిధిలోని తూర్పునాయుడుపాలెంలో పొగాకు రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పొగాకు తోటలో తల తుంచి పిలక మందు వాడటం వల్ల వచ్చే లాభాలు, వివిధ రకాల శిలీంద్ర నాశినులు, తెగుళ్ల నివారణ, మేలైన నారు ఎంపిక, బేళ్లలో అన్య పదార్థాలు లేకుండా చూడటంపై అవగాహన కల్పించారు. సిఫారసు చేసిన పురుగు మందులను తగిన మోతాదులో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. పురుగు మందు అవశేషాలు మోతాదుకు మించి వస్తే రూ.5000 అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న రైతులకు రైతు సంక్షేమ నిధి నుంచి రూ.10 వేలు వడ్డీ లేని రుణం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్జీఓ సునీల్‌కుమార్, క్షేత్రాధికారి వెంకట్రావు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ

మేదరమెట్ల: రెండు రాష్ట్రాల కబడ్డీ పోటీల విజేతలకు ఆదివారం అర్ధరాత్రి బహుమతులను అందజేశారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల గ్రామ పరిధిలో గల భ్రమర టౌన్‌షిప్ ఆధ్వర్యంలో ఈనెల 6, 7, 8 తేదీల్లో పోటీలు నిర్వహించారు. ఆదివారం రాత్రి ప్రకాశం, రంగారెడ్డి మధ్య జరిగిన ఫైనల్స్‌లో ప్రకాశం జట్టు 12 పాయింట్ల తేడాతో విజయకేతన ఎగురువేసింది. మూడోస్థానంలో తూర్పుగోదావరి, నాలుగో స్థానంలో కృష్ణా జట్లు నిలిచాయి. ఈసందర్భంగా బహుమతులను శాప్‌నెట్‌చైర్మన్ బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య అందించారు. భ్రమర టౌన్‌షిప్ చైర్మన్ గల్లా రామచంద్రరావు ప్రథమ విజేత జట్టుకు రూ.2లక్షల విలువగల మ్యాట్‌ను అందచేయనున్నట్లు తెలిపారు.



ప్రథమ స్థానంలో నిలిచిన ప్రకాశం బుల్స్ జట్టుతో నిర్వాహకులు